# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.19.05.2025.

## మరణించిన హోంగార్డుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్ధికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా హోంగార్డ్ (హెచ్.జి. నెం 535) పి.శ్రీమన్నారాయణ (45 సం.) గారు విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ బ్రైన్ స్ట్రోక్ తో మరణించినారు. మరణించిన హోంగార్డు శ్రీమన్నారాయణ గారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును ఈ రోజు ది.**19.05.2025**వ తేదీన పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారి చేతులమీదుగా శ్రీమన్నారాయణ గారి భార్య పి.నరసమ్మ గారికి అందజేయటమైనది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి. సి. పి. శ్రీమతి కె. జి. వి. సరిత ఐ. పి. ఎస్ గారు, హోంగార్డు ఆర్.ఐ. శ్రీ కె.సుధాకర రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

★★★